❖•❖•❖ 34 ❖•❖•❖

# "విచారము గూర్చి విలపించుట"

*"గొప్ప జనసమూహమును, ఆయనను గూర్చి రొమ్ముకొట్టుకొనుచు దుఃఖించుచున్న చాలమంది స్త్రీలును ఆయనను వెంబడించిరి. యేసు వారివైపు తిరిగి – 'యెరూషలేము కుమార్తెలారా, నా నిమిత్తము ఏడ్వకుడి; మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి' ... అని చెప్పెను" (లూకా 23:27, 28).*

ముగ్గురు ఖైదీలు – ఇద్దరు దొంగలు మరియు యేసు – ఒక శుక్రవారం ఉదయాన మరణించబోతున్నారు. వారు సిలువవేయబడు చోటికి ఒక విధమైన ఊరేగింపుగా వచ్చారు. పస్కా వేడుకను జరిపించుకొనుటకు వచ్చిన సందర్శకులతోను యెరూషలేము కాపురస్తులతోను కూడియుండిన జనసమూహము ముద్దాయిలను మరియు ఆ దారిన వెళ్లుచుండిన రోమా సైనికులను చూచుటకు ముందుగానే కూడుకొన్నారు. వారి వెనుక నుండిన అనేకులు గొల్గొతాపై సిలువవేయబడుచుండగా చూడవలెనని వారి వెంట వచ్చారు.

ఈ ఊరేగింపు చూడటానికి ఒక దయనీయమైన దృశ్యమై యుండవచ్చును. ఈ ఊరేగింపు ముందుకు సాగుచుండగా చూచుచుండిన అతి సాహసవంతులును అత్యంత

బలవంతులునైనవారును కొద్ది సేపట్లో ముద్దాయిలు చేరాల్సిన చోటికి చేరిన తరువాత వారికి సంభవింపనై యుండిన సంఘటన గూర్చిన ఆలోచన తట్టగానే వినయపూర్వకంగా వంగియుండవచ్చును లేదా మోకరిల్లి యుండవచ్చును. ఆ ఊరేగింపులో నలుగురు రోమా సైనికులతో చుట్టుముట్టబడియుండిన ముగ్గురు ఖైదీలుండిరి. ఇద్దరు నేరస్తులు ఈ ప్రయానమంతటిలోను వారి భుజములపై మోపబడియుండిన సిలువలను మోయుచు అలసిపోయినట్లు భారంగా నడిచారు. వారు మోసికొనిపోవుచుండిన మొరటైన సిలువ కొయ్యలే చిట్టచివరకు వారి మరణశయ్యలౌతాయి. మూడవ వ్యక్తి దేవుని కుమారుడు, బలహీనుడును చుట్టుముట్టబడి యుండినవాడును, ఆయన సిలువను మోయుటకు బలవంతము చేయబడినవానికి ముందర తూలిపోతూ నడుచుచు తన ప్రయాణాన్ని కొనసాగించాడు, యేసు, ముందుకు నడుచుటకు చేతకానందువలన, ఆ సమూహము సమీపించుచుండగా లేదా పట్టణము యొక్క ద్వారము గుండా దాటి వెళ్లుచుండగా, ఆయన మోయుచుండిన సిలువ భారము తొలగించబడింది. సీమోను అనునతడు కురేనీపట్టణము నుండి వచ్చిన సందర్శకుడై యుండును, యేసు సిలువను మోయునట్లు బలవంతము చేయబడ్డాడు.

యేసు తన సిలువను మోయుటలో సీమోను తోడ్పడవలెనని తన కప్పగింపబడిన పనిని చేయుటకు మొదలు పెట్టిన కొద్ది సేపైన తరువాత, యెరూషలేము నుండి వచ్చిన కొందరు స్త్రీలు ఉరేగింపుగా వెళ్లుచుండిన వారితో కూడ, యేసు కొరకు యేడ్చుచు విలపిస్తూ వారి వెనుక నడచుటకు మొదలుపెట్టారు. మరణించనైయుండిన ఇతరుల కొరకు సహితము, వారు శోకించి యుందురు. యేసు, ఒక్క క్షణమాగాడు. ఆ స్త్రీల వైపు చూశాడు, వారు తన కొరకు ఏడ్వవద్దని వారితో చెప్పాడు. ఆయన శ్రమ తీవ్రంగా ఆవేదనాత్మకమైనదై యుంటుంది, కానీ ఆయన చెప్పుచున్నది మరొక సారి పొందనై యున్న శ్రమ – భవిష్యత్కాల సమయములో – మరి ఎక్కువగా ఏడ్వవలసిన వచ్చు శ్రమ గూర్చి చెప్పుచుండెను. ఒక ప్రక్క ఉపద్రవము మరొక ప్రక్క తీర్పును తెలియజేయుచుండిన స్వరంతో, వారు వారినిమిత్తమును, రక్షణ సందేశాన్ని తృణీకరించిన వారి పట్టణము నిమిత్తమును ఏడ్వవలెనని ఆయన చెప్పాడు. దేవుని చేత ఎన్నుకొనబడిన పట్టణము ఇప్పుడు అన్ని విషాదాంతములలోకెల్లా అతి గొప్పదైన విషాదాంతమునకు ఒక ప్రముఖ కేంద్ర స్థానము కాబోతున్నది. అది దేవుని చేత తృణీకరింపబడి మొత్తానికే నాశనము కాబోతున్నది.

ఈ స్త్రీల చర్యలలోని యేసు వారితో చెప్పిన మాటల్లోను, మనము మూడు వెర్వేరు విధములైన విచారము గూర్చిన విలాపములను చూడగలము. ఈ మూడు కూడ ఈ లోక పౌరులు తెలిసికొని సహించవలసిన విధములైన విలాపములై యున్నవి.

*మొదటిదిగా, సానుభూతి వలన కలుగు దుఃఖమును గూర్చి విలపించుటను మనము చూచుచున్నాము.* ఆ స్త్రీలు సిలువవేయబడుటకు వెళ్లుచుండిన యేసుకును ఇతర ఇద్దరికిని సంభవింపనై యుండిన దాని వలన కలుగు దుఃఖమునుబట్టి ఏడ్చారు.

సిలువ మరణమంటే ఏమిటో అదెలా ఉంటుందో వారెరిగియుండిరి. వారు ఈ ముగ్గురి కొరకును వేచియుండిన నొప్పిని, వేదనను, మరియు భయంకరమైన బాధను ముందుగానే ఊహించుకొనగలిగి యుండిరి. వారు ఈ లోకమును విడిచివెళ్లుచుండిన తీరు యిక ఒక ప్రశ్నగా మిగులలేదు. వారు ఎవరైనాగాని చచ్చిపోయే ఏదో ఒక ఘోరాతి ఘోరమైన రీతిలో చావనైయున్నారు: వారు భయంకరమైన సిలువ మరణము ద్వారా ఈ లోకాన్ని విడిచివెళ్లనై

యున్నారు. ఈ స్త్రీల హృదయాలు ఖైదీల గూర్చి తపించిపోయాయి. ముగ్గురు ఖైదీలు ఎదుర్కొనబోవుచుండిన బాధ గూర్చి వారు బహుగా రోదించారు.

సున్నిత హృదయులు ఇతరుల బాధల గూర్చి ఏడ్చుట మానవ అనుభవములో భాగమై యున్నది. ఈ లోకములో ఏడ్చుచుండు ఇతరులతో కూడ ఏడ్వకుండా జీవించుటకు ఎవరికైనా ఎంతో ఎక్కువ కాలం పట్టదు. చూడగల కళ్లున్నవారెవరైనా, హృదయములో నుండి వచ్చు సానుభూతిని మరియు కళ్ల నుండి కారు కన్నీటిని కలుగజేయు ఇతరుల హృదయవేదనను, శారీరక గాయాలను, మరణాన్ని, పేదరికమును, మరియు సకల విధాల శ్రమలను చూడకుండా ఉండలేదు.

*రెండవదిగా, ఈ పరిస్థితిలో పూర్తిగా భిన్నమైన ఏడ్పు, కలుగబోవుచున్న సంతోషము దాచియున్న దుఃఖమును గూర్చిన ఏడ్పు ఉన్నట్లుగా అగుపించుచున్నది.* ఇది విపరీతమైన ఆశ్చర్యాన్ని కలిగించు విషయమే కావచ్చు కానీ ఇది నిజము. యేసు తోటలో “మహా రోదనముతో” ఏడ్చాడని హెబ్రీయులకు 5:7 వివరించుచున్నది, అట్లయినప్పటికిని ఆయన తన యెదుట ఉంచబడిన “ఆనందము” కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించాడని హెబ్రీయులకు 12:2 చెప్పుచున్నది. ఆయన సిలువను సమీపించుచుండగా ఆయన అనుభవించియుండిన దుఃఖమును బాధను ఎవరును ఊహింపలేరు, కానీ ఆయన తన మరణము ద్వారా, విశ్వాసముతో ఆయనను అంగీకరించుచు ఆయనకు విధేయులగువారైన, మానవులందరికినీ అందుబాటులో ఉండు రక్షణలో చూచిన ఆనందము చేత బలపర్చబడినవాడై దానిని ఎదుర్కొన్నాడు. ఆయన దానంతటినీ ఒక ఉన్నతమైనదియు పరిశుద్ధమునైన ఆశతో సహించాడు. బాధలో ఉంటూ కూడా, ఆయన తన శ్రమ అంతా సమకూర్చనైయున్న నిత్య జీవమును ఆయన చూడగలిగాడు.

ఈ క్రింది విధమైన ఏడ్పును కూడ మనమెరుగుదుము. ప్రసవ వేదనలోనికి ప్రవేశించు ఒక తల్లి ఈ కన్నీటిని కారుస్తుంది. మరి కొద్ది క్షణాల్లో పుట్టనైయున్న బిడ్డను తన కౌగిలిలో ఆనందముతో ఆలింగనము చేసుకొనబోతున్నది కదా అను ఎదురుచూపు వలననే ఆమె తనకు కలుగుచుండు ఆ పురిటినొప్పులను భరించగలుగుతుంది. సాధారణ ఆరోగ్యమును మరలా సంపాదించుకొనుటకు ఏదైన ఒక క్లిష్టమైన శస్త్ర చికిత్స చేయించుకొనవలసినవారు దానికి ఆవల నున్న ఆనందమునుబట్టి తద్వారా కలుగు నొప్పిని భరించుటకైనా అంగీకరిస్తారు. అతడు శస్త్ర చికిత్స ద్వారా లభించు నూతన జీవితమును చూశాడు కాబట్టి ఆ చికిత్స వలన కలుగు అసౌకర్యమునకు సహితము అతడు ఆనందముతో ఒప్పుకొంటాడు. ఇంకా కొంచెము ఉన్నతమైన స్థాయిలో చూస్తే, ఇతరులు ఆశీర్వదింపబడునట్లు ఒకరు ఒక తీవ్రమైన బలియాగమును స్వచ్ఛందంగా అనుభవించునప్పుడు ఈ ఆనందాన్ని ఆస్వాదిస్తారు. ఆయన బాధననుభవిస్తూ కూడ అతని బాధ ఇతరులకు అందుబాటులో ఉంచనైయున్న సహాయాన్ని అతడు చూడగలడు గనుక చిరునవ్వు ఒలకబోస్తాడు.

*మూడవదిగా, దేవుని తృణీకరించుటతో కలుగు దుఃఖమునకు సంబంధము గల ఏడ్పు, ఏడ్చుచుండిన స్త్రీలు భవిష్యత్తులో పతనము కానున్న యెరూషలేము గూర్చి ఏడ్వవలెనని యేసు సూచించాడు.* అది దేవుని మరియు ఆయన కుమారుని తృణీకరించుట వలన కలుగు దుఃఖమునే కలుగజేస్తుంది. యేసు హెచ్చరించిన శ్రమలో స్త్రీలు పిల్లలు సహితము చేర్చబడి యుందురు. అది మాతృత్వము గూర్చిన స్వాభావిక కోరికను తగ్గించినదై సంతానము

లేనివారిపై దీవెనను ప్రకటించునంత తీవ్రమైనదై యుండును. అలాంటప్పుడు, "పిల్లలు ఇటువంటి అరిష్టమును అనుభవించునట్లు వారిని లోకములోనికి ఎందుకు కనవలెను?" అని ప్రజలంటారు. దాని నిరాశాజనకములో ఈ విషాదాంతము యొక్క లోతు కనబడుచున్నది. అది సంభవించినప్పుడు, పర్వతములు మరియు కొండలు వారిమీద పడి వారిని హతమార్చవలెనని పిలుచుట ద్వారా దానిని తప్పించుకొను ఆశ్రయము కొరకు ప్రజలు వెదకుదురు.

యేసు శారీరక మరణములో ఎవరైనా ఊహించుకొనగల శ్రమల కాలములలోని ఒక అతి గొప్ప కాలము కలిసియున్నది; కానీ దానిని మించిన ఘోరాతిఘోరమైనది ఏదో ఉన్నదని యేసు గ్రహించాడు. "నిర్దోషియైన వానికే ఈ శ్రమ కలిగినట్లయితే, దోషియైన వానికి యింకెంతటి ఘోర శ్రమ కలుగుతుందని మీరనుకొంటారు? అను భావమును వ్యక్తంచేశాడు. యేసు అనుభవించిన శ్రమ ఎంతో గొప్పది, కానీ ప్రభువు ఉచితంగా అనుగ్రహించు రక్షణను తృణీకరించువారికి వారి ఆత్మలు నిత్య మరణములోనికి ప్రవేశించు ఘోరాతిఘోరమైన శ్రమ కలుగుతుంది.

అతి తాజాయైనవి మరియు విస్తారమైన కన్నీరు దేవుని తృణీకరించు విషాదాంతము వలన కారును. ఈ కన్నీరు ఖండింపబడినవారు వెలుపలి అంధకారములోనికి త్రోయబడినప్పుడు సంభవించు "ఏడ్పును పండ్లు కొరుకుటయు"తో సంబంధము కలిగి యున్నవి (మత్తయి 8:12; 22:13 చూడుము).

యేసునకును విలపించుచుండిన స్త్రీలకును మధ్య జరిగిన ఈ సంభాషణలో, మూడు విధములైన ఏడ్పులు విదితముగా కనబడుచున్నవి: సానుభూతి వలన కలుగు ఏడ్పు, కలుగబోవు ఆనందము వలన కారు కన్నీరు, మరియు దేవుని తృణీకరించుట వలన వచ్చు ఏడ్పు. ఏడ్చువారితో మనము ఏడ్వాలి; కానీ మనకు శ్రమలు కలిగిననూ, మన యెదుట ప్రత్యక్షము కాబోవు మహిమవలన ఆనందము కలుగునని ఎరిగి ఆ నిరీక్షణతో కన్నీరు కారుద్దాము. అన్నిటిని మించి, మనకు అనుగ్రహింపవలెనని మన ప్రభువు మరణించుట ద్వారా పొందుకొన్న మన రక్షణ పోతుందేమోయని ఎవరునూ ఏడ్వవలసిన అవసరమే లేదని సరిక్రొత్తగా తీర్మానము చేసుకొందాము.

❖◆❖◆❖

*యేసు లోకములో గల దుఃఖమంతటిని తీసివేయుట కొరకు రాలేదు. ఆయన వ్యాకులముతో నిండియున్న ఈ లోకమునకు వచ్చాడు, మనవలెనే శ్రమ నొందాడు, మానవాళి చేసిన ప్రతి పాపమునకు ప్రాయశ్చిత్తమైన బలియాగముగా తనను తాను అర్పించుకొనుటకు సిలువ మ్రాను మీదికెక్కాడు. ఆయన ఈ లోకములో జీవించి మరణించుట వలన ఈ లోకములో నుండి శ్రమలు తొలగింపబడలేదు కానీ ఆయన చేసిన బలియాగము మరియు విడిచి వెళ్లిన మాదిరి ఇహమందు మనమనుభవించు ప్రయాసముల నడుమ మనము సమృద్ధియైన జీవితము జీవించునట్లును పరమందు నిత్యజీవము కలిగియుండునట్లును మనకు సమర్థతను కలుగజేయుచున్నవి.*